ప్రకటన.

ద్రౌపదీ మానసంరక్షణము. (నాటకము) వెల రు 1- 8-0

కాశీసారము. (శ్రీశంకరులకృతికిఁ దెనుఁగు) ,, ,, 0- 6-0

శివధ్యాన సుధానిధి. (స్తోత్రము 108 పద్యములు),, 0- 8-0

చారుచర్య (క్షేమేంద్రమహాకవికృతికిఁ దెనుఁగు) ,, 0- 8-

గంగాలహరి(పండితరాయ శ్రీజగన్నాథుని కృతికిఁ దెనుఁగు)1-0-

సభారంజనము. (శ్రీనీలకంఠదీక్షితులకృతికిఁ దెనుఁగు) 0-12-

కలివిడంబనము. వైరాగ్యము. డిటో 1- 8-

సుభాషితరత్నమాల (అచ్చగుచున్నది)

గీతామృతము.

సుభద్రాకల్యాణము.

ప్రసన్నరాఘవాఖ్యానము.(నృసింహపండితవిద్వన్మణిప్రణీతము)

పై గ్రంథములు వలయువారలీ క్రిందివిలాసమునకు వ్రాసి తెప్పించుకొనవచ్చును.

విలాసము:— మక్కపాటి వేంకటరత్నం

నాగవరప్పాడు

ఉంగుటూరు పోస్టు, కృష్ణాజిల్లా.

శ్రీ మధుసూదన ప్రింటింగ్ వర్క్సు, తెనాలి.

శారదా రత్నమాల. ౩

కలివిడంబనము - వైరాగ్యము

మహాకవి శ్రీ నీలకంఠదీక్షితుని సంస్కృతమునకుఁ దెనుఁగు)

అనువాదకుఁడు

మక్కపాటి వెంకటరత్నం.

వెల రు. ౧—౮—౦

ప్రథమ ముద్రణము. ౧౦౦౦ ప్రతులు.

ఖర కార్తీకము.

పీఠిక

సంస్కృతకవిగణమున లబ్ధప్రతిష్ఠుఁడును మఖియు శైవదీక్షాపరుండును శతాధికగ్రంథకర్తయు నైన శ్రీ నీలకంఠ దీక్షితుఁడు సారస్వతలోకమునఁ జిరపరిచితుఁడు. ఈ మహాకవి రచించిన సభారంజన కలివిడంబన వైరాగ్యము లనునీ శతకత్రయమును నే నిప్పటి కించుమించు పదునైదేఁడులకుఁ బూర్వమే యాంధ్రీకరించితిని. అందు సభారంజనముమాత్ర మప్పుడే ముద్రితమయ్యె. ఈ పదునాలుగేం డ్లజ్ఞాతవాసమున నున్న కలివిడంబన వైరాగ్యము లిప్పుడు దైవకృపచే ముద్రితములై వెలువడినవి. మహాకవి కలివిడంబనమున కవిజ్యోతిషభిషగాది నానావర్గములవారి ధర్మనిర్వహణమునందలి లోటుపాటులను లోకకల్యాణము నుద్దేశించి ఆయాలోపములను సవరించికొనుటకై నిస్సంకోచముగ నుద్ఘాటించియున్నాఁడు. భరతభూమి చిరకాలము యవనపాశ్చాత్య పాలనములకు లోనైయుండుటచే తత్తత్సంస్కృతులు భారతీయగర్భగృహములను సైతము గైవసమొనరించుకొని నిరాఘాటముగ నడుగడుగునను నిజదుర్నీతిని బ్రదర్శించు నీసమయమున మననడవడిని చక్కదిద్దికొనఁ బూర్వస్మృతినిఁ గలిగింప నీగ్రంథము కొంతవఱకు సహకారి కాఁగల దనుకొందును. ఇంక వైరాగ్యశతకమును జదువుచున్నప్పు డెట్టి పాషండహృదయు మేనియు దాత్కాలికముగ నైన విరాగోన్ముఖు మగుననుటలో నేమాత్రమును సంశయింపఁ బనియుండదు. మచ్చున కొక శ్లోకమును వ్రాసి [illegible].

"శుక్ల విమోకస్థానం మలమూత్ర త్యాగదేశవ త్స్రీమపి
స్త్రీయ ఇతి విధినా విహితం కియ దత్ర జనా నిమజ్జ ?"

గీ॥ తలఁప మలమూత్రవర్జనస్థలమువలెనె
చెలువ లను శుక్లమోచనస్థల మొకండు
బ్రహ్మ నిర్మించెను నిరంతరంబు దాస
సుర్వీజను లెంతగా మునుఁగుచున్నవారు?.

ఇత్యాదికము లెన్నియో యైహికవాంఛాధీన మై యజ్ఞానావృ
తమైన హృదయమున కుత్తేజమును గల్గించుచున్నవి. ప్రాజ్ఞ
లు సావధానముగ బఠించి యానందించెదరుగాక.

కృతజ్ఞత

ఇటీవల నేను తెనాలినుండి గుంటూరునకు మోటారులో
పయనింపవలసివచ్చెను. ఆబస్సులోనే గుంటూరున కేగుచున్న
శ్రీ ఈదర వెంకటరావు పంతులుగారిని వారి బావమఱుదులు
పాలుట్ల పాలంకయ్యగారిని గలసికొనుటతస్థించె. చాలకాలము
క్రిందట నా ద్రౌపదీమానసంరక్షణ ముద్రణ సందర్భమున పం
తులువారితో నాకుఁగొంత పరిచయము కలదు గావున బర
స్పరకుశలప్రశ్నానంతరము నాచేరచింపఁబడి ముద్రింపబడియుం
డిన గంగాలహరీకావ్యమును వారి కొసంగితిని. మీరే వినిపిం
పుఁడనిరి. కొన్ని శ్లోకములును వాని భాషాంతరీకరణములను విని
పించితిని. ఆనందించిరి ఇంకే మేని వ్రాసితిరా యనిరి. కలివిడం
బనము వైరాగ్యము సుభాషితరత్నమాల మున్నగున వము
ద్రితములనుచు నప్పు... డనేయున్న సుభాషితరత్నమాలను.

జూపితిని. అందులకొన్నిటిని వినిపింపుడనిరి. అచ్చటచ్చటఁ జదు
వుచుండఁగనే గమ్యస్థానమును జేరితిమి. కార్యాంతరవ్యగ్రుఁడనైన
నన్ను పని తీరిన వెనుక వారి పుస్తకశాలవద్ద కలుసుకొనఁగోరిరి.
తరువాత నీ గ్రంథముద్రణ కార్యకలాపము శ్రీ పంతులుగారి
వలననే ప్రవర్తితమైనది. రసికవతంసుల సౌమ్యోదారత ఇట్లే
యుండునుగదా ? మాతృభాషాభిమాన పోషకత్వములు
తోడునీడలైన మహితులిట్టివారలింకను గలుగుటంబట్టియే
ప్రాచీనసంస్కృతి కాంధ్రదేశమునందింకనుగొంత భవిష్యత్తు కల
దని యాశించవలసియున్నది. నిరాడంబరులు సారస్వతసేవా
తత్పరులునైన శ్రీ వేంకటరావుపంతులుగారికి పాలంకయ్యగారికి
బరమేశ్వరుఁ డితోధికాయురారోగ్యైశ్వర్యములను బ్రసాదిం
చుచు నిరంతరము సారస్వతసేవయందప్రమత్తులను గావించుగాక

నాగవరప్పాడు,
నవంబరు 1951

ఇట్లు
బుధవిధేయుఁడు
మక్కపాటి వేంకటరత్నం.

ప్రార్థన

గీ॥ నీలకంఠుని రసన వర్ణితసమస్త
గతుల నటియించినట్టి భారతికి నాదు
భద్రజిహ్వాంచలము తాండవం బొనర్ప
నగునుగావుత వరనర్తనావసథము.

మంగళాచరణము

ఉ॥ భూరిగుణాఢ్య సూర్యజనపూజ్య
మనర్ఘము హృద్యకాంతివి
స్ఫార మభీష్టదాయకము భర్జితదుష్కలి
కల్మషంబు సం
స్కారమనోజ్ఞ మద్భుతము శాశ్వత మీ
కృతిరత్నహార మొ
ప్పారు విశిష్టవిశ్రుతి ననంత ననంతముగా
శివాదృతిన్.

కృతిసమర్పణము

గీ॥ అమరభారతి నీలకంఠాఖ్యసుకవి
నిర్మితంబును మామకాంధ్రీకృతమ్ము
కలివిడంబన మీ శతకంబు పేర్మి
శంకరాంఘ్రిషట్పదలాస్యజలజ మగుత.

కలివిడంబనము

౭ విడంబనమ్

శ్లో॥ న భేతవ్యం న బోద్ధవ్యం
న శ్రావ్యం వాదినో వచః
ఝటితి ప్రతివక్తవ్యం
సభాసు విజిగీషుభిః.

„ అసమ్భ్రమో విలజ్జత్వ
మవజ్ఞా ప్రతివాదిని
హాసో రాజ్ఞః స్తవశ్చేతి
పఞ్చైతే జయహేతవః.

„ ఉచ్చై రుద్ఘోష్య జేతవ్యం
మధ్యస్థశ్చే దపణ్డితః
పణ్డితో యది తత్రైవ
పక్షపాతాధిరోప్యతామ్.

„ లాభో హేతు ర్ధనం సాధ్యం
దృష్టాన్తస్తు పురోహితః
ఆత్మోత్కర్షో నిగమన
మనుమానే ష్వయం విధిః.

„ అభ్యాస్యం లజ్జమానేన
తత్త్వం జిజ్ఞాసునా చిరమ్
జిగీషునా హ్రియం త్యక్త్వా
కార్యః కోలాహలో మహాన్.

గీ॥ సభల విజయేచ్ఛ కలవారు సత్వరంబు
తవిలి ప్రత్యుత్తరం బీయఁ దగునెకాని
యెదిరివాదంబుఁ జెవిదూర్చు టేని భీతి
నూను టేనియు బోధించు టేని తగదు. ౧

గీ॥ సిగ్గుమాలుట తడఁబాటుఁ జెందకుంట
యెదిరి నవమానపఱచుట సదసునందు
నవ్వుటయు భూమివిభుని వర్ణనముసేఁత
పరమజయహేతుభూత మీ పంచకంబు. ౨

గీ॥ పండితేతరుఁ డగు మధ్యవర్తి యైన
బూకరించి జయంబును బొందఁదగును
అధికవిద్వాంసుఁ డైనచో నతనియందుఁ
బక్షపాత మారోపింపవలసియుండు. ౩

ఉ॥ ఎంతయులాభమే ప్రకృతహేతువు ద్రవ్యముసాధ్య మింక దృ
ష్టాంతక మాపురోహితుఁ డహర్నిశ మాత్మగుణోన్నతిస్తుతిన్
తాంతుఁడుఁ గామి యేనిగమనం బనమానములందు మేటి సి
ద్ధాంత మిదే కలిన్ సరసతం బరికించిన న్యాయవేదికిన్. ౪

గీ॥ చిరము సిగ్గరి యై యభ్యసింపవలయు
శాస్త్రతత్త్వవిజ్ఞానవాంఛాపరుండు
సిగ్గుమాలి జిగీషువు సేయవలయు
చిత్తకోలాహలంబు మహత్తరముగ. ౫

శ్లో॥ పాఠనైః గ్రంథనిర్మాణైః
ప్రతిష్ఠా తావదాప్యతే
ఏవం చ తత్త్వవ్యుత్పత్తి
రాయుషోఽన్తే భవేన్న వా.

,, స్తోతారః కే భవిష్యన్తి
మూర్ఖస్య జగతీతలే
న స్తౌతిచే త్స్వయం చ స్వం
కదా తస్యాస్తు నిర్వృతిః.

,, వాచ్యతాం సమయోఽతీతః
స్పష్ట మగ్రే భవిష్యతి
ఇతి పాఠయతాం గ్రంథే
కాఠిన్యం కుత్ర వర్తతే.

,, అగతిత్వ మతిశ్రద్ధా
జ్ఞానాభాసేన తృప్తతా
త్రయః శిష్యగుణా హ్యేతే
మూర్ఖాచార్యస్య భాగ్యజాః.

,, యది న క్వాపి విద్యాయాం
సర్వదా క్రమతే మతిః
మాన్త్రికాస్తు భవిష్యామో
యోగినో యతయోఽపి వా.

గీ॥ గ్రంథనిర్మాణ పాఠనక్రమములందు
నించుమించుగ కీర్తి లభించుగాని
కల్గునో కల్గదో? మేను గల్గునంత
కక్కటా! సత్యవిజ్ఞాన మల్పమేని. ౬

గీ॥ జడజనునిఁ జేరి కొండాడఁ జాలువార
లీ జగద్వలయంబున నెవరు కలరు?
తనకుఁ దా నేని స్తుతియించుకొనకయున్న
బరమ నిర్వృతి వాని కెప్పటికిఁ గలుగు? ౭

గీ॥ కాలము గతించుచున్నదిగాన మీఁద
చదువు మర్థంబు ముందఱ స్పష్టపడెడు
ననుచు నీరీతిఁ జదివించు నట్టిఁడునకు
గ్రంథమం దేడ కఠినత గడలుకొనును? ౮

కం॥ జడగురుని భాగ్యవశమున
గడలు కొనుఁ శిష్యునందుఁ గడుశ్రద్ధయు నొం
డెడ గతిఁగానమి జ్ఞానపు
గుడుసునఁ బరితృప్తి యనెడు గుణములు మూఁడున్ ౯

గీ॥ అఖిలవిద్యలలో దేనియందు నేని
చొఱవ చిక్కదు బుద్ధి కించుకయు నెప్డు
డప్డు డగు చున్నవారును మ్మవనిజనులు
మాంత్రికులో! సంయములో! యోగమార్గరతులో:

శ్లో॥ అవిలమ్బేన సంసిద్ధౌ
మాన్త్రికై రాప్యతే యశః
విలమ్బే కర్మబాహుల్యం
విఖ్యాప్యావాప్యతే ధనమ్. ౧౧

,, సుఖం సుఖిషు దుఃఖం చ
జీవనం దుఃఖశాలిషు
అనుగ్రహాయతే యేషాం
తే ధన్యాః ఖలు మాన్త్రికాః. ౧౨

,, యావ దజ్ఞానతో మాన
మాచారో వా విలక్షణః
తావన్మాహాత్మ్యరూపేణ
పర్యవస్యతి మాన్త్రికే. ౧౩

,, చారా న్విచార్య దైవజ్ఞై
ర్వక్తవ్యం భూభుజాం ఫలమ్
గ్రహచారపరిజ్ఞానం
తేషా మావశ్యకం యతః. ౧౪

,, ఆయుః ప్రశ్నే దీర్ఘమాయుః
వాచ్యం మౌహూర్తికై ర్జనైః
జీవన్తో బహుమన్యన్తే
మృతాః ప్రక్ష్యన్తి కిం పునః ౧౫

గీ. కార్యము ఘటించు నేని శీఘ్రముగ కీర్తిఁ
బడయుచున్నారు మాంత్రికప్రవరు లెలమి
నాలకించినఁ గొనుచుందు రర్థనిచయ
మనయమును గర్మబాహుళ్యమును వచించి. ౧౧

వె. సౌఖ్యవంతు లైన జనులకు సౌఖ్యంబు
దుఃఖవంతులకును దుఃఖభరము
నెవరిచ్ఛే ననుగ్రహింపఁబడుచు నుండు
నట్టిమాంత్రికులె కృతార్థు లవని. ౧౨

గీ. సంతతాజ్ఞానయుతమాన మెంతదనుక
నతివిలక్షణ మాచార న్నై రహించు
మాంత్రికులయందు నయ్యది మహిమరూప
మగుచుఁ బర్యవసించెడు నంతదనుక. ౧౩

గీ. ఎసఁగు గ్రహచారవిజ్ఞాన మెందుచేత
కాలవేదుల కావశ్యకంబొ? దాన
చారసమ్యగ్విచారణ సలిపి వారు
ఫలము దెలుపంగఁ దగినది పార్థివులకు. ౧౪

గీ. అరయ మాహూర్తికుండు దీర్ఘాయు వనుచుఁ
బలుకవలె జీవితప్రశ్న కలిగినపుడు
బ్రదికె నేని సన్మానసంపద ఘటిల్లు
మడియుచో నాత డింకేమి యడుగఁజాలు? ౧౫

శ్లో॥ సర్వం కోటిద్వయోపేతం
సర్వం కాలద్వయావధి
సర్వం వ్యామిశ్రమివ చ
వక్తవ్యం దైవచిన్తకైః ౧౬

,, నిర్ధనానాం ధనావాప్తిం
ధనినా మధికం ధనమ్
బ్రువాణాః సర్వదా గ్రాహ్యా
లోకై ర్జ్యౌతిషికాజనాః. ౧౭

,, శతస్య లాభే తామ్బూలం
సహస్రస్య తు భోజనమ్
దైవజ్ఞానా ముపాలమ్భో
నిత్యః కార్యవిపర్యయే. ౧౮

,, అపి సాగరపర్యన్తా
విచేతవ్యా వసున్ధరా
దేశో హ్యరత్నిమాత్రోఽపి
నాస్తి దైవజ్ఞవర్జితః. ౧౯

,, పుత్ర ఇత్యేవ పితరి
కన్యకేత్యేవ మాతరి
గర్భప్రశ్నేషు కథయ
న్దైవజ్ఞో విజయీ భవేత్.

గీ. అంతయు దలంప గోటిద్వయాభియుతము
నంతయుం దలంప గాలద్వయానధికము
నంతయుం దలంప సమ్మిశ్ర మనుచు నిట్లు
దైవచింతాపరుల్ చెప్పఁదగిన దెప్పుడు. ౧౬

గీ. కూటికేడకు ధనము చేకూరు ననుచు
ధనికున కిల్లొద్ది కార్యార్థాప్తి వోనదు ననుచు
సర్వదా పల్కుచుండురయో సమ్మతంబు
జ్యోతిషుక వైన వారికి జగమునందు. ౧౭

గీ. విడెము నిత్తురు శతము లాభించె నేని
యిడెద రన్నము వేయి చేపడిన యెడల
కార్యవైముఖ్యమున నింక కాలవేది
తలను వ్రాసినదే యగతాళిసేత. ౧౮

కం. శరనిధివేలా వలయిత
ధరణీచక్రంబునందుం దగ చింతింపన్
దొరక దొక మూరెడయినన్
ధర సాంవత్సరికవర్జితంబుగ నెచటన్. ౧౯

గీ. గర్భసంబంధ మగు ప్రశ్న కలిగినపుడు
తండ్రికిం బుత్రుం డనుచును దనయ యనుచు,
దల్లికిం జెప్ప నట్టికార్యాంతికుండె
పిడక వ్రాయింప వలంతి యౌ పిబయభేరి. ౨౦

శ్లో॥ నైమిత్తికాః స్వప్నదృశో
దేవతోపాసకా ఇతి
నిసర్గశత్రవః సృష్టా
దైవజ్ఞానా మమీ త్రయః ౨౦

„ వారాశ్చేతి గ్రహాశ్చేతి
తిథ్యశ్చేతి ఋక్షాణి జానతే
త్రితయం యే విజానన్తి
తే వాచస్పతయః స్వయమ్. ౨౧

„ స్వస్థైః సాధ్యో రోగైశ్చ
జన్తుభి ర్నాస్తి కిఞ్చన
కాతరా దీర్ఘరోగాశ్చ
భిషజాం భాగ్యహేతవః. ౨౨

„ నాతిధైర్యం ప్రదాతవ్యం
నాతిభీతిశ్చ రోగిణే
నైశ్చిన్త్యం నాదిమే దానం
నైరాశ్యాదేవ నాన్తిమే. ౨౩

„ శేషన్త్వస్తు యథాకామం
పథ్యన్తు కఠినం వదేత్
ఆరోగ్యం వైద్యమాహాత్మ్యా
దన్యథాత్వ మపథ్యతః ౨౪

గీ. స్వప్నవిదులు నైమిత్తికశాస్త్రపరులు
దేవతోపాసకులు ననం దివురు మువుర
సహజశత్రువులుగ సృష్టిసలిపె నౌర
జ్యౌతిషికులకు వారిజసంభవుండు. ౨౧

కం. వారముల నొక్కరుండును
దారల నొక డొకండు గ్రహవితానము నెఱుఁగున్
వారములు తారలును గ్రహ
వారము నెవఁ డెఱుఁగు వాఁడు వాచస్పతియే. ౨౨

గీ. స్వస్థులు నసాధ్యరోగులు లౌ జనులవలన
నర్థము లభింపఁబోదు రవ్వంత యైనఁ
గాతకులు దీర్ఘరోగులు గలుగుచుంట
వైద్యులకు భాగ్యహేతువు వసుధలోన. ౨౩

కం. అతిస్థైర్య మేని భయసం
భృతి నేనియుఁ గూర్పఁబోల దేలన నిశ్చిం
తతచేఁ దొల్గింట నిరా
శతచేఁ దుది రోగి ధనము జార్పఁడుగానన్. ౨౪

గీ. ఔషధం బేదియే నీయ నగునుగాని
పథ్య మతికఠినంబుగాఁ బలుకవలయుఁ
గుదిరెనా వైద్యమహిమ యూఁ గుదురకున్నఁ
బథ్యలోపంబుగాఁ దుదిం బరిణమించు. ౨౫

శ్లో॥ నిదానం రోగనామాని
సాత్మ్యాసాత్మ్యే చికిత్సితమ్
సర్వమప్యుపదేక్ష్యన్తి
రోగిణః సదనే స్త్రియః ౧౬

,, జృంభమాణేషు రోగేషు
మ్రియమాణేషు జన్తుషు
రోగతత్త్వేషు శనకై
వ్యుత్పద్యన్తే చికిత్సకాః ౧౭

,, ప్రవర్తనార్థ మారమ్భే
మధ్యే త్వౌషధహేతవే
బహుమానార్థ మన్తే చ
జిహీర్షన్తి చికిత్సకాః ౧౮

,, లిప్యమానేషు వైద్యేషు
చిరా దాసాద్య రోగిణః
దాయాదాః సమ్ప్రరోహన్తి
దైవజ్ఞా మాన్త్రికా అపి. ౧౯

,, రోగస్యోపక్రమే సాన్త్వం
మధ్యే కించి ద్ధనవ్యయమ్
శనై రనాదరః శాన్తౌ
స్నాతో వైద్యం నపశ్యతి. ౨౦

రోగము పేరు నిదానము
సాగినవిధ మంతదనుక చనిన చికిత్సా
భాగము విశద మొనర్తురు
రోగి నివాసమునఁగల సరోరుహనేత్రల్. ౨౬

వివిధగతుల రుజల్ విజృంభించుచుండఁ
బ్రాణికోటులు జీవముల్ బాయుచుండ
వైద్యులు విదగ్ధు లగుచున్నవారు రోగ
తత్త్వనిర్ధారణమున నిదానముగను. ౨౭

ప్రథమమందుఁ బ్రవర్తనార్థం బటంచు
మధ్యమధ్యాను వలసిన మందుల కని
అంతమున బహుమానార్థ మనుచు నిట్లు
ధనము గిలుబాడుదురు చికిత్సకులు ధరణి. ౨౮

అర్థలిప్సమానులై భిషగ్వరులెల్ల
చిరము రోగిచెంతఁ జేరియుండఁ
బ్రభవ మగుచునున్నవారు వైద్యజ్ఞులు
మాంత్రికులును జ్ఞాతిమండలమ్మె. ౨౯

సాంత్వనము సల్పుదురు రోగసంభవమున
నడుమ వెచ్చించుచుంద్రు ధనంబు నుంత
శాంతియందు ననాదృతి సల్పుచుంద్రు
స్నానమైన వైద్యుని ముఖ మేసఁ గనరు. 30

శ్లో॥ దైవజ్ఞత్వం మాన్త్రికతా
భైషజ్యం చాటుకౌశలమ్
ఏకైక మర్థలాభాయ
ద్విత్రియోగస్తు మహార్ఘః.

„ అనృతం చాటువాదశ్చ
ధనయోగో మహానయమ్
సత్యం వైదుష్యమిత్యేష
యోగో దార్రిద్యకారణః.

„ కాతరాణా మవిః స్తేత్త్వం
కార్పణ్య మవివేకతా
సర్వం మార్జన్తి కవయః
శాలీనాః ముష్టికింకరాః

„ న కారణ మపేక్షన్తే
కవయః స్తోతుముద్యతాః
కించిదస్తువతాం తేషాం
జిహ్వా పురఫురాయతే.

„ స్తుతం స్తువన్తి కవయో
న స్వతో గుణదర్శినః
కీటః కశ్చి దలినామ
కియతీ తత్రవర్ణనా.

సీ. జ్యోతిషంబును మంత్రశాస్త్రప్రసక్తి
చాటుకౌశలమును భేషజంబు తలఁప
నొకఁ డొకం డర్ధలాభము నొదవఁజేయు
రెండు మూఁ డొక్కచోఁ గూడియుండు టరిది. ౩౧

గీ. అనృతమును జాటువాదము ననెడు రెండు
గొలఁది మీఱిన ధనయోగములు ధరిత్రి
నమలనై దుష్యసత్యము లనెడు రెండు
గాఢదారిద్ర్యకారణయోగంబు లరయ. ౩౨

గీ. భీతి నేనియుఁ బ్రభుదుర్నీతి నేని
బంధుదాక్షిణ్యకృపాభిమానములు నేని
ఊచముట్టాగఁ బోఁగొట్టుచున్నవారు
కరము శాలీనముష్టింపచులు కవులు. ౩౩

గీ. పొగడ నుద్యుక్తు లగు కవిపుంగవులకు
కారణగణంబు లాహైతుకములు గావు
ఇంచుకంతేనిఁ బొగడని యెడల వారి
కనవరతమును బారవురలాడు జిహ్వ. ౩౪

గీ. స్తుతమునే స్తోత్ర మొనరించు మంద్రుగాని
కవివరుల్ గుణధర్మనుల్ గారు స్వాయము
కలదు తాన్మోద యనుకీటకం బొకండు
ప్రబలముగ దానిగుఱించి వర్ణన దేల?.

శ్లో॥ ఏకైవ కవితా పుంసాం
గ్రామ్యాయాశ్వాయ హస్తినే
అన్యతోఽన్నాయ వస్త్రాయ
తాంబూలాయ ప్రకల్పతే. ౫.

„ శబ్దాఖ్యం పరంబ్రహ్మ
సందర్భేణ పరిష్కృతం
విక్రీయతే కతిపయై
మృష్టాన్నైర్హీనసేవిభిః. ౬.

„ వరం యస్త్ర సరా[illegible]
న్వాణీం లబ్ధ్వాపి యే జనాః
లబ్ధ్వాపి కామధేనుం తే
లాఙ్గలే వినియుఞ్జతే. ౭.

„ ప్రశంసన్తో నరాభాసా
స్ఖలన్తోఽన్యథాన్యథా
కథం తరన్తు కవయః
కామపారమ్య వాదినః ౮.

„ యత్సందర్భే యదుల్లేఖే
యద్వ్యఙ్గ్యే నిభృతం మనః
సమాధేరపి తజ్జ్యాయః
కష్టరో యది వర్ణ్యతే. ౯.

సీ॥ ఆరయఁగ నిత్య మొక్కండె పూరుషులకు
గ్రామముల నేని మదగజస్తోమ మేని
రథ్యముల నేని యన్నవస్త్రముల నేని
విడెము నేనియుఁ మదకు కల్పింపఁజాలు. ౭౬

కం. సందర్భరహితకృతి నైన
... శబ్దార్థ ... మ్రాహ్మంబుల్
గొందఱు ...యుపెట్టుచు
నుందురు పెర వమ్ముసేయు చుండెదు సకలా. ౭౭

గీ. సత్యవాణి నెలద్రిఁయు సత సమనార్య
సమితిఁ ... కేజనులు వార
లమరసేనువు లభియింప ... మోని
ముదముతో ...మతిఁ గాడిఁ గట్టుదురు దాని. ౭౮

గీ. తివిరి కీర్తింత్రు నరనామధేయధరుల
స్వైరముగ దుష్ప్రసంగముల్ సలుపుచుండ్రు
కానుపారవ్యవాను ... కవిజనమ్ము
లెటులు దరియింప నేర్తురో యెఱుఁగరాదు. ౭౯

గీ. ఎట్టి సందర్భమున నేని యెట్టి వ్యంగ్య
వర్ణనంబున నేనెట్టి వ్రాత నేని
నిందమాననాన ... సర్గిక ... నైన
... మదిసమాదరముగ నన్న. ౮౦

శ్లో॥ గృహిణీ భగినీ తస్యాః
శ్వశురౌ స్యాల ఇత్యపి
ప్రాణినాం కలినా సృష్టాః
పఞ్చప్రాణా ఇమేఽపరే. ౪౧

,, జామాతరో భాగినేయా
మాతులా దారబాంధవాః
అజ్ఞాతా ఏవ గృహిణాం
భక్షయన్త్యాఖువద్గృహే. ౪౨

,, మాతులస్య బలం మాతా
జామాతు ర్దుహితా బలమ్
శ్వశురస్య బలం భార్యా
స్వయమేవాతిథే ర్బలమ్. ౪౩

,, జామాతు ర్వక్రతా తావత్
యావచ్ఛ్యాలస్య బాలతా
ప్రబుద్ధే మాత్రే సారల్యం
ప్రబుద్ధేఽస్మిన్పలాయనమ్. ౪౪

,, భార్యా జ్యేష్ఠా శిశుః స్యాలః
శ్వశ్రూః స్వాతంత్ర్యవర్తిని
శ్వశురస్తు ప్రవాసీ చ
జామాతు ర్భాగ్యకారణమ్. ౪౫

గీ॥ ధరణిజనులకు భార్యయుం దాని భగిని
అత్తమామలు శ్యాలకుం డనఁ దనర్చు
నేవుర సృజించెఁ గలి నిజాహీనధీః ప్ర
భావమున నపరప్రాణపంచకముగ. ౪౧

గీ॥ అల్లుండ్రు మాతులులు మే
నల్లుండ్రును భార్యవంక కగు చుట్టంబుల్
గుల్లి యొనర్తురు గృహిగృహ
మెల్లను నజ్ఞాతభంగి నెలుకలువోలెన్. ౪౨

కం. తనజనని మేనమామకుఁ
దనకొమరిత యల్లునకును దన శ్వశురునకున్
దనభార్యయు నతిథికి స్వీయ
మును విష.యగ్రహణమందుఁ బూర్ణబలంబుల్. ౪౩

గీ॥ తలఁప నల్లుని వక్రవర్తనము లెల్ల
మఱది బాల్యంబుదనుక నే మఱది తెల్విఁ
గనుచునుండఁగ సరలతఁ గనెడు తెవ్వి
నెనయఁగా నల్లుఁ డొగిఁ బలాయన మొనర్చు. ౪౪

గీ॥ భార్యయే తొలికాన్పు ప్రవాసి మామ
పిన్నవయసున జెలువారుచున్న మఱదు
లత్తగారు స్వతంత్రురా లగుట తలఁప
నల్లునకు భాగ్యదేవతాస్వాగతంబు.

శ్లో॥ భూషణై ర్వసనైః పాత్రైః
పుత్రాణా ముపలాలనైః
సకృదాగచ్ఛ గచ్ఛన్తి
కన్యా నిర్మార్ష్టి మన్దిరమ్. ౧౬

„ గృహిణీ స్వజనం వక్తి
శుష్కాహారం మితాశనమ్
పతిపత్న్యోస్తు బహ్వాశీ
క్షీరపాం స్తస్కరావపి. ౧౭

„ భార్యా ద్వే పుత్రశాలిన్యౌ
భగినీ పతివర్జితా
అశ్రాన్తకలహో నామ
యోగోఽయం గృహమేధినామ్. ౧౮

„ భార్యా ద్వే బహవః పుత్రా
దారిద్ర్యం రోగసమ్భవః
జీర్ణౌ చ మాతాపితరా
వేకైకం నరకాధికమ్. ౧౯

„ స్మృతే సీదన్తి గాత్రాణి
దృష్టే ప్రజ్ఞా వినశ్యతి
అహో మహదిదంభూతం
ఉత్తమర్ణాభి శబ్దితం. ౨౦

గీ॥ వస్త్రములు భూషణంబులు పాత్రము లని
తనదు సంతాన సముపలాలనము లనుచు
నూచముట్టుగఁ బితృగృహంబు బూడ్చివైచు
నరుదుగా వచ్చిపోవుచు నాడుపడుచు. ౪౬

గీ॥ తనదు సంబంధులను మితాశనులు శుష్క-
హారు లనుచును పెనిమిటి కైనవారు
తిండిపోతులు దొంగలు కొండెగాండ్ర
నసుచుఁ బ్రకటించుచుండు బ్రత్యహము గృహిణి. ౪౭

కం. సుతవతులు భార్య లిర్వురు
బతివర్జిత లైన యాడుపడుచు కలుగు నే
మితిలేని కలహయోగము
సతతంబు గృహస్థునకు విచారణసేయన్. ౪౮

గీ॥ భార్య లిర్వురు పుత్రులు బహుతరంబు
విడువ కలయించు రోగంబుఁ బేదఱికము
కరము ముదుసళ్ళు జనకు లొకానొకండె
దారుణము లైన నరకబాధలను మించు. ౪౯

గీ॥ తలఁపునకు వచ్చినంత గాత్రము వడంకు
గనులఁ బడినంత బుద్ధి యెల్లను నశించు
జగతి నీ యుత్తమర్ణాభిశబ్దితంబు
ఘోరభూత మ దెంతటి దారుణంబో ? ౫౦

శ్లో॥ అన్తకోపి హి జన్తూనాం
అన్తకాల మపేక్షతే
న కాలనియమః కశ్చి
దుత్తమర్ణాస్య విద్యతే. ॥౧॥

,, న పశ్యామో ముఖేదంష్ట్రాం
న పాశం వా కరాబ్జయోః
ఉత్తమర్ణ మవేక్ష్యైవ
తదా ఘ్యుద్విజతే మనః ॥౨॥

,, శస్త్రౌ సాన్త్వం ప్రతీకారః
సర్వరోగేషు భేషజం
మృత్యో మృత్యుంజయధ్యానం
దారిద్ర్యేతు న కిఞ్చన. ॥౩॥

,, శక్తిం కరోతి సంచారే
శీతోష్ణే మర్షయత్యపి
దీపయత్యుదరే వహ్నిం
దారిద్ర్యం పరమౌషధం. ॥౪॥

,, గిరం స్ఖలన్తీం నీలన్తీం
దృష్టిం పాదౌ విసంస్థులౌ
ప్రోత్సాహయతి యాఞ్చాయాం
రాజ్ఞైవ దరిద్రతా. ॥౫॥

గీ॥ అంతకుండైన జంతుసంహారణమునకు
నంతకాల మపేక్షించు నవనియందుఁ
గాలనియమము సుంతేని గానరాదు
ప్రాణాలను నేచ నప్పులవాని కకట!. ౫౦

గీ॥ కఠినదంష్ట్రికరాళంబుగాదు ముఖము
కరమునందు బాణంబును గలుగ దైన
నధిక మగుభీతి చిత్తము నావరించు
నుత్తమర్ణునిఁ గనినంత యొక్కపెట్ట. ౫౧

గీ॥ వైరిజనములఁ దేర్చ సాంత్వనము గలదు
సకలరుజల నడంప నౌషధము గలదు
మృతిఁ దొలంప మృత్యుంజయస్మృతియు గలదు
కట్ట! లేమికిఁ బ్రతిక్రియ కలుగ దెచట. ౫౨

గీ॥ శక్తిఁ గలిగించు మిగుల సంచారమందు
బాధశీతోష్ణములు సహింపఁగఁ జేయు
జాఠరాగ్ని కుద్దీపన సంఘటించు
నవని దారిద్ర్యమే పరమౌషధంబు. ౫౩

గీ॥ నడలఁ దటఁబాటు దృష్టిమాంద్యము ఘటించుఁ
బలుకునడికారమునఁ దొట్రుపాటుఁ గూర్చు
నతము యాచననీయఁ బ్రోత్సాహపరచు
నకట! పేదఱికంబు రాజాజ్ఞవోలె. ౫౪

శ్లో॥ జీర్యన్తే రాజవిద్వేషాః
జీర్యన్తే స్త్ర్యవిహితాన్యపి
ఆకించన్యబలాఢ్యానాం
అన్నతోఽజీర్ణమపి జీర్యతి.

" నాస్య చోరా న పిశునా
న దాయాదా న పార్థివాః
దైన్యం రాజ్యాదపి జ్యాయో
యది తత్త్వం ప్రబుధ్యతే.

" ప్రకాశయత్యహంకారం
ప్రవర్తయతి తస్కరాన్
ప్రోత్సాహయతి దాయాదాం
లక్ష్మీస్తః కించిదుపస్థితా.

" విడమ్బయన్తి యే నిత్యం
విదగ్ధాన్ ధనినో జనాన్
తయేవ తు విడమ్బ్యన్తే
శ్రియాః కించిదుపేక్షితాః

" ప్రామాణ్యబుద్ధిః స్తోత్రేషు
దేవతాబుద్ధిరాత్మని
కీటబుద్ధిర్మనుష్యేషు
నూతనాయాః శ్రియః ఫలమ్.

గీ॥ వేగ జీర్ణించు రాజవిద్వేష మైన
నవిహితము లైన సత్కర మరిగిపోవు
సధికదారిద్ర్యబలునకు సది యిదేల
జీర్ణ మయిపోవుసుమి గండశిలలె గాన. ౫౬

గీ॥ రాజ్యమునకన్న మిన్న యై పూజ్యమైన
తత్త్వము నెఱింగికొన్నచో దన్యులేని
జ్ఞాతు లేనియు మరి కొండెకాండ్రు నేని
యవనిపులు నేని లేరు దైన్యమును లేదు. ౫౭

గీ॥ ప్రకటనము జేసెదును నహంభావభరము
నెలమి తస్కరులను బ్రవర్తిలఁగఁ జేయుఁ
బ్రోత్సహించు దాయాదసమూహములను
సిరి యొకానొకచోట నిల్చిన రవంత. ౫౮

కం॥ సువిశారదు లగు ధనిక
ప్రవరుల వంచించు నెవఁడు బ్రత్యహ మతఁడే
తవిలి విడంబింపంబడు
నవని నుపేక్షాభియుక్త యగు సిరిచేతన్. ౫౯

గీ॥ పొగడికలయందును బ్రమాణబుద్ధి నుంట
తాన దైవంబుగా మదిం దలఁచుచుంట
జనులఁ గీటంబు లట్టులం గనుచు నుంట
నవనవశ్రీఫలంబు లెన్నంగ ధరణి. ౬౦

శ్లో॥ శృణ్వన్త ఏవ పృచ్ఛన్తి
పశ్యన్తోపి నజానతే
విడమ్బనాని ధనికాః
స్తోత్రాణీత్యేవ మన్యతే . ౧౦

,, ఆవృత్య శ్రీమదేనాన్ధా
నన్యోన్య కృతసంవిదః
స్వైరం హసన్తి పార్శ్వస్థా
బాలోన్మత్త పిశాచవత్ . ౧౧

,, స్తోతవ్యైః స్తూయసే నిత్యం
సేవనీయైశ్చ సేవ్యతే
న బిభేతి న జిహ్రేతి
తథాపి ధనినోజనః ౧౨

,, క్షణమాత్రం గ్రహావేశో
యామమాత్రం సురామదః
లక్ష్మీమదస్తు మూర్ఖాణా
మాదేహ మనువర్తతే. ౧౩

,, శ్రీమాస మర్ధమాసం వా
చేష్టిత్వా వినివర్తతే
వికారస్తు తదారభ్య
నిత్యం లశునగంధవత్ . ౧౪

గీ॥ వినుచు విననట్లె నటియింత్రు కనుచు నైనఁ
దెలియనట్లుంద్రు ధనికు లాత్మీయపృథువి
డంబనంబుల నైన నిక్కంబు లైన
పొగడికలఁగనె మదిఁ దలపోయుచుంద్రు. ౬౧

గీ॥ వడిఁ బరస్పరమును గూడఁ బలికికొనుచు
బిట్టు ధనమదిరాంధునిఁ జుట్టు ముట్టి
బాలు టున్మత్తులును బిశాచాళివోలె
పరిహసింతురు స్వేచ్ఛగాఁ బార్శ్వచరులు. ౬౨

కం॥ సేవ్యుల సేవం గొను స్తో
తవ్యుల సన్నుతుల నలరుఁ దత్పరుఁ డగుచున్
ద్రవ్యేశుఁ డిట్టు లయ్యు న
భవ్యుఁడు భీతిలఁడు సిగ్గుపడఁడును గట్టా! ౬౩

గీ॥ వెలయు క్షణమాత్రముగ గ్రహావేశకంబు
యామమాత్రం బెసంగు సురామదంబు
మూర్ఖజనులకు ధనసముద్భూతమదము
దేహము గలంతకాలముం దీఱ దకట. ౬౪

కం॥ సిరి మాస మర్ధమాసమొ
పరిచేష్ట [illegible]ర్చి తొలఁగు పరమవికార
స్ఫురణము తజ్జన్యము సు
స్థిర [illegible] వెల్లిగొ[illegible] నెపుడున్. ౬౫

కలి విడంబనమ్

శ్లో॥ కస్తే మనః కోఽత్ర వదేత్
వ్నాృతి తావద్యుష్మాలజో మనః
లక్ష్మీశ్చమదమత్తా సవార్థ్యే
పుత్రదారముఖేష్వపి.

„ యత్రాసీదస్తి వా లక్ష్మీ
స్తత్రోన్మాదః ప్రవర్తతాం
సతేఽప్యవతరత్యేష
కుష్ఠాపస్మారవత్ కథం.

„ బిభ్రతః భృత్యాన్ ధనికో
దత్తాం వా దేయమర్థిషు
యావద్యాచకసాధర్మ్యం
తావల్లోకో నమృష్యతి.

„ అధ్యాపయన్తి శాస్త్రాణి
తృణీకుర్వన్తి పణ్డితాన్
విస్మారయన్తి జాతిం స్వాం
వరాటాః పంచషాః కరే.

„ ధనభాగ్భిః లోకస్య
సిద్ధాన్నైరేవ ధార్యతే
కథం తే తం లఘూకుర్వం
యతస్తేఽపరథా స్వతః

—

గీ॥ గానమునం బానమునఁ గౌఁగిలింతల మదంబు
నుంచుకొను హృదయంబునఁ దాంబూలమదము
పాత్రదారముఖంబుగా గాత్ర మెల్ల
పులుముకొని పోవు ధనసముద్భూతమదము. ౬౬

గీ॥ ధన మెంచుచునుండె నెటఁ గూడికొనుచు నుండె
నచట నున్మాదము ప్రవృద్ధ మగునుగాక
చటులతరకష్టమును నపస్మార మెల్ల
కులమునంతకు నెటుల చుట్టుకొనుచు నుండె. ౬౭

గీ॥ ధనికుఁ డర్థుల కీఁదగుదాని నిచ్చుఁ
గాక భృత్యుల పోషించుఁగాక వాని
కర్థసాధర్మ్య మలసదు సంతతమునకు
ఇంచుకంతేని జగము సహింపఁబోదు. ౬౮

గీ॥ సతత మధ్యాపనము సేయు శాస్త్రచయము
నిరతమును బండితులను దృణీకరించు
స్వీయ మగు జాతిసైతము విస్మరించు
గవ్యతైదాంబు చేతిలోఁ గలిగె నేని. ౬౯

గీ॥ ధారుణీస్థలిఁ గల ధనభార మెల్ల
పిశునులే మోయుచున్నారు విడువ కెప్పుడు
అదియు కాపున్న వారికి యుష్టకార
[illegible] మేల? ౭౦

శ్లో॥ శ్రమానురూపం పిశునే
కిముపక్రియతే నృపైః
ద్విగుణం త్రిగుణం చైవ
కృతాన్తో లంభయిష్యతి. ౭౧

,, గోకర్ణే భద్రకర్ణే చ
జపో దుష్కర్మనాశనః
రాజకర్ణే జపః సద్యః
సర్వకర్మ వినాశనః ౭౨

,, న స్వార్థం కించి దిచ్ఛన్తి
న ప్రేర్యన్తే చ కేనచిత్
పరార్థేషు ప్రవర్తన్తే
శఠాః సన్తశ్చ తుల్యవత్. ౭౩

,, కాలాన్తరే హ్యనర్థాయ
గృధ్రో గేహోపరిస్థితః
ఖలో గృహసమీపస్థః
సద్యోఽనర్థాయ దేహినామ్. ౭౪

,, శుష్కోపవాసో ధర్మేషు
భైషజ్యేషు చ లఙ్ఘనమ్
జపయజ్ఞశ్చ యజ్ఞేషు
రోచతే లోభశాలినామ్. ౭౫

సీ॥ త్రిగుణమో ద్విగుణంబో పఠితపఠితమొ
కలుగఁజేయుచు లాలించఁ గలఁడుగాని
కొండెగాండ్ర పరిశ్రమము నన్నుఁబు
ఫలము పార్థివు లేమియుఁ గలుగువారె?. ౭౧

సీ॥ క్రమత గోకర్ణ భద్రకర్ణములయందు
సలుపు జపము దవ్యర్థనాశం బొనర్చు
రాజకర్ణంబునందైన యీ జపంబు
సర్వ కర్మక్షయము సేయఁజాలు నపుడె. ౭౨

సీ॥ స్వార్థమను ఘోర రసమంత యైనయేనిఁ
దవిలి ప్రేరేపఁబడుటలే దెవనిచేత
శతలు సద్గుణమట్టులే సమముగాఁ బ
రార్థమున కై ప్రవర్తింతు రహరహంబు. ౭౩

సీ॥ శ్రద్ధ గేహాహ పరిస్థితిం గనిన దగుచుఁ
జెలఁగి కాలాంతరమునందు జేటుఁగూర్చు
ఖలజనుం డారయ గృహాంతికస్థుఁ డగుచుఁ
దక్షణంబ దురంతాపదను ఘటించు. ౭౪

సీ॥ తలఁప శష్కపవాసంబు ధర్మములను
జపసవనకర్మరచన యజ్ఞంబులందు
లంఘనం బౌషధముల వాలాయ మెపుడుఁ
గోరఁ బడుచున్నయది లుబ్ధకోటిచేత. ౭౫

శ్లో॥ కిం వక్ష్యతీతి ధనికాత్
యావదుద్విజతే మనః
కిం ప్రక్ష్యతీతి లుబ్ధోఽపి
తావదుద్విజతే తతః.

,, సన్తి మాతిథ్య శాస్త్రార్థకారః
సాక్షాత్కుర్వన్తి లోభినః
భిక్షాకవల మేకైకం
మహీ పశ్యన్తి మేరువత్.

,, ధనపాలః పిశాచో హి
దత్తే స్వామిన్యుపస్థితే
ధనలుబ్ధః పిశాచస్తు
న కస్మైచన దిత్సతి.

,, దాతారోఽర్థిభిరర్థ్యన్తే
దాతృభిః పున రర్థినః
కర్తృకర్మవ్యతీహారా
దహో! నిమ్నోన్నతం కియత్.

,, స్వస్మిన్నసతి నాథస్య
రక్షకః సమ్యు వేదితి
నిశ్చిత్యైవ స్వయమపి
భుఙ్క్తే లుబ్ధః కథఞ్చన.

గీ॥ అర్థవంతుని యాచించునప్పు డాతఁ
డేమనునో యంచు భీతివహించుఁ బేద
యాచకునిఁ గాంచిలోభియు నట్లె భీతిఁ
గాను నతం డేమి యడుగునో యని తలంచి. ౭౬

గీ॥ అర్థలోభు లాతిథ్యశాస్త్రార్థ మెల్ల
నుర్విఁ బ్రత్యుత మొనరింపు చున్నవారు
బిచ్చపుంగడి యొకఁడొకం డిచ్చులోనఁ
గాంచనాచల సదృశంబుగాఁ దలంచి. ౭౭

గీ॥ సతత నిధిరక్షకము పిశాచంబు స్వామి
వచ్చుచోఁ దక్షణము దాని నిచ్చివైచు
నవని ధనలుబ్ధము పిశాచ మెవని కేని
యెప్పుడేఁ దృణ మేని యీ నొప్పికొనదు. ౭౮

గీ॥ అర్థు లర్థించి రిపు డాఢ్యులైనవారి
నాఢ్యులోకయుప్పు డర్థింతు రర్థిజనుల
కర్తృకర్మ వ్యతీహారకమునఁ జేసి
పుడమి నిమ్నోన్నతంబు తీర్పెడు నర!. ౭౯

గీ॥ తాను జీవింపకున్నచోఁ దన ధనమ్ము
తనయుఁడును గాంచువాఁ డుండఁ డని తలంచి
యేసుమీ దేహధారణ కెంతవలయు
నంతమాత్రంబుగా లుబ్ధుఁ డాహరించు. ౮౦

శ్లో॥ ప్రస్తోష్యమాణః ప్రవిశేత్
ప్రతిశ్యేత్తు దినేదినే
విచిత్రాన్సన్నిపాతాంస్త్వఘ్నాం
స్తిష్ఠాతు గతిభ్రష్టైరపి. ౮౧

,, ప్రదీయతే విదుష్యేకం
కవౌ దశ నటే శతమ్
సహస్రం దామ్భికే లోకే
శ్రోత్రియే తు న కిఞ్చన. ౮౨

,, ఘటకం సమ్యగారాధ్య
వైరాగ్యం సరసం వహేత్
తావదర్థాః ప్రసిద్ధ్యన్తి
యావచ్చాపల మావృతమ్. ౮౩

,, ఏకతః సర్వశాస్త్రాణి
తులసీకాష్ఠ మేకతః
వక్తవ్యం కిఞ్చిదిత్యుక్తం
వస్తుత స్తులసీపరా. ౮౪

,, విస్మృతం బాహటేనేదం
తులస్యాః పరతాగుణాన్
విశ్వాసమ్మాత్రహీని విత్త
దాయినీతి గుణద్వయమ్. ౮౫

గీ॥ అతిథి చిర ముండఁదలఁచిన యట్టివాఁడు
పయన మగుచుఁ బ్రవేశించి ప్రత్యహంబు
వాయసము గట్టి పిల్లి కన్పడియె ననుచుఁ
జిత్ర మగువిఘ్నములు గూర్చి చెప్పవలయు. ౮౧

గీ॥ పండితున కొక్కరూప్యంబు పది సుకవికి
నటునకు శతంబు దాంభికునకు సహస్ర
మిచ్చి కేల్మోడ్తు రా పాప మేమొ శ్రోత్రి
యునకుఁ దృణ మీఁడు వేఁడవచ్చినను నరులు ౮౨

గీ॥ ఘటకు నొకని నారాధించి కరముపరమ
మైన వైరాగ్యము నటించి లేని వారి
కర్థనిచయము సంప్రాప్త మగుచునుండు
నెంతకోరిక కలుగునో యంతకంత. ౮౩

గీ॥ ఒనరఁజూడ శాస్త్రము లెల్ల నొక్కయెత్తు
ఒక్కటియుఁ దులసీకాష్ఠ మొక్కయెత్తు
చెప్పవలసిన సుంతవిశేష మల్ల
తులసియే శ్రేష్ఠతమ మని పలుకవలయు. ౮౪

గీ॥ తులసి గుణవర్ణనంబును సలుపునపుడు
బాహాటుం జెడ విస్ఫురింపంగఁబోలు
విశ్వసమ్మోహినియు భూ[illegible]త్ర దాత్రి
య నేడు దాని గుణాద్వయంబును వచింప. ౮౫

శ్లో॥ కౌపీనం భసితాలేపో
దర్భా రుద్రాక్షమాలికా
మౌనమేకాసికా చేతి
మూర్ఖసంజీవనాని షట్. ౩౬

„ వాసః పుణ్యేషు తీర్థేషు
ప్రసిద్ధస్య మృతో గురుః
అధ్యాపనావృత్తయశ్చ
కీర్తనీయా ధనార్థిభిః. ౩౭

„ మంత్రభ్రంశే సమ్ప్రదాయః
ప్రయోగశ్చ్యుతసంస్కృతౌ
దేశధర్మస్త్వనాచారే
పృచ్ఛతాం సిద్ధముత్తరమ్. ౩౮

„ యథా జానన్తి బహవో
యథా వక్ష్యన్తి దాతరి
తథా ధర్మం చరేత్సర్వం
న వృథా కిఞ్చిదాచరేత్. ౩౯

„ సదా జపపటో హస్తే
మధ్యేమధ్యేఽక్షిమీలనమ్
సర్వం బ్రహ్మేతి వాదశ్చ
సద్యః ప్రత్యయహేతవః. ౪౦

గీ॥ అనయము విభూతిపూత దర్భాసనంబు
గాఢరుద్రాక్షమాల లేకాశికయును
మౌనముద్రాప్రసక్తి కౌపీన మనెడు
నాలు సంజీవనములు మూర్ఖాగ్రణులకు. ౮౬

కం॥ తనగురుఁడు మృతుఁడు మహితుం
డనుటయుఁ దాఁ దీర్ఘవాసి ననుటయు నధ్యా
పనవృత్తి నడుతు ననుటయు
ధనసంపాదనున కివి విధంబులు ధరణిన్. ౮౭

గీ॥ తవిలి మంత్రచ్యుతిన్ సంప్రదాయ మనుచు
వికలసంస్క్రియను బ్రయోగభేద మనుచుఁ
దగ ననాచారమును దేశధర్మ మనుచు
ననవలయుఁ దత్క్షణం బొరు లడిగి రేని. ౮౮

గీ॥ ద్రవిణకాంక్షితుఁ డెలమి నే ధర్మ మైన
బహుజను లెఱుంగునట్టులు వారు దాత
చెంతఁ గొండాడునట్లు రచింపవలయుఁ
గాని వ్యర్థంబుగ ఘటింపఁగాదు దేని. ౮౯

గీ॥ నిరతజపపటవహానంబు కరమునందు
నయనముల నఱమోడ్పుట నడుమనడుమ
అఖిలమును బ్రహ్మమయ మిదం బనుచు నుండు
టప్పుడప్పుడ ఫలకారు లనిపించుందు. ౯౦

కలి విడంబనమ్

శ్లో॥ ఆమధ్యాహ్నం నదీవాసః
సమాజే దేవతార్చనమ్
సతతం శుచివేషత్వమి
త్యేతద్దంభస్య జీవనమ్.

„ తావద్దీర్ఘం నమస్కారం
యావత్ప్రార్థితమేళనమ్
తావత్సంక్షిప్యతే సర్వం
యావద్ద్రిష్టా న విద్యతే.

„ ఆనందబాష్పరోమాంచౌ
యస్య స్వేచ్ఛావశంవదౌ
కిం తస్య సాధనైరన్యైః
కింకరాః సర్వపార్థివాః

„ దష్ట్యమానా వికసత్
లాల్యమానా తతస్తరామ్
భుజంగానాం మతోన్యాయ్యం
దూరాదేవ విసర్జనమ్.

„ అదాన మీషద్దానం చ
కించిత్కోపాయ దుర్ధియామ్
సంపూర్ణదానం ప్రకృతి
ర్వరాణాం వైరకారణమ్.

సీ॥ తలఁప మధ్యాహ్నమునదాక జలనివాస
మనయము సమాజమున దేవతార్చనంబు
సతతపరిశుద్ధవేషసంగతిని జనుట
జీవితం బిది దాంభికశేఖరులకు. ౯౧

సీ॥ క్షేత్రకగణంబు లెందాక వెలసియుండు
నేగడు నందాక నేసుమీ నిత్యకర్మ
మెపుడు చూపరు లెసఁగఁబో రపుడసూవె
సర్వకర్మోపరమణంబు సంఘటిల్లు. ౯౨

సీ॥ ప్రకటరోమాంచ మానందబాష్పములును
జగతి నెవ్వని స్వేచ్ఛావశంవదములో
తలఁప వానికి సస్యసాధనము లేల?
ధరణివిభు లెల్ల నతని కింకరులు గారె? ౯౩

సీ॥ మానఁబోవరుసుమీ దండ్యమాను లయ్యు
మఱియు మానరుసుమీ లాల్యమానులయ్యు
దుష్టు లాత్మీయదౌష్ట్యసందోహ మగుట
దవ్వనను వారి పీడు టెంతయు హితంబు. ౯౪

సీ॥ ఈకయుండుటయును గొంచె మిచ్చుటయును
గొంచెముగ కోపమును గూర్చు కుజనతతికి
కొదుకక సమగ్రముగ నొసంగుటయె ప్రకృతి
ఇచ్చి మానుటపృథువైరహేతుకంబు. ౯౫

క లి వి డం బ న మ్

శ్లో॥ జ్యాయానసంస్తవోదుస్త్రై
రీష్యార్థైమై సంస్తవః పునః
అపత్యసంబంధవిధి
స్త్వనర్థాయైవ కేవలమ్.

,, జ్ఞాతేయం జ్ఞానహీనత్వం
పిశునత్వం దరిద్రతా
మిలన్తి యదిచత్వారి
తద్దేశేఽపి నమోనమః.

,, పరచ్ఛిద్రేషు హృదయం
పరవార్తాసు చ శ్రవః
పరమర్మసు వాచం చ
ఖలానామసృజద్విధిః.

,, విషేణ పుచ్ఛలగ్నేన
వృశ్చికః ప్రాణినామివ
కలినా దశమాంశేన
సర్వః కాలోఽపి దారుణః.

,, యత్ర భార్యాగిరో వేదా
యత్ర ధర్మోఽర్థసాధనమ్
యత్ర స్వప్రతిభా మానం
తస్మై శ్రీకలయే నమః.

గీ॥ పరిచయము లేమి వరము మునష్కరులతోడఁ
బరిచయం బీర్ష్యకుం బ్రాతిపదిక యింక
సంతుసంబంధ మమరుట సర్వగతుల
తీఱని యనర్థమునకె సందియము లేదు. ౯౬

గీ॥ ఎఱుఁగు జ్ఞాతేయమును జ్ఞానహీనతయును
విపుల మైనట్టి లేవడి పిశునతయును
గూడియుండు నీనాలు గెవ్వాడయుందుఁ
గడఁగి తద్దేశకును కేలుగవ మొగుడస్తు. ౯౭

గీ॥ పరుల లోటులు మది భద్రపఱుచు కొఱకు
ననయ మన్యులవార్తలు వినెడు కొఱకు
పరుల మర్మంబులను బయల్పఱుచు కొఱకు
ఖలుల నిర్మించె నీభువిఁ గమలసూతి. ౯౮

గీ॥ పుచ్ఛసంలగ్న మగు విషంబునను జేసి
జీవులకుఁ దలపోయ వృశ్చికము వలెనె
కాలమున దశమాంశ మా కలివశమున
దారుణం బయ్యెఁ గాల మంతయును గూడ. ౯౯

గీ॥ ఆలి నుఁడు చెప్పు వేదవాక్యంబు లగునొ
చెప్పు ధర్మ మర్థార్జనహేతు వగునొ
తాన తన కెప్పు డరయఁ బ్రమాణ మగునొ
అట్టి కలికి నమస్కార మాచరింతు. ౧౦౦

శ్లో॥ కామమస్తు జగత్సర్వం
కాలస్యాస్యవశంవదమ్
కాలకాలప్రపన్నానాం
కాలః కిం నః కరిష్యతి. ౧౦౧

,, కవినా నీలకణ్ఠేన
కలేరేతద్విడమ్బనమ్
రచితం విదుషాం ప్రీత్యై
రాజాస్థానానుమోదనమ్. ౧౦౨

ఇతి శ్రీమద్భారద్వాజకులజలధి కౌస్తుభ నీలకంఠమఖిస్థాపనాచార్య చతురధికశతప్రబంధనిర్వాహక మహావ్రతయాజి శ్రీమదప్పయ్యదీక్షితసోదర [illegible]దీక్షిత పౌత్రేణ నారాయణదీక్షితాత్మజేన భూమిదేవీగర్[illegible]సమ్భవేన శ్రీనీలకంఠదీక్షితేన కవినా విరచితమ్

క లి వి డం బ న మ్

సమాప్తమ్

ఓమ్ తత్సత్

గీ॥ జగము సకలము కాలవశంబదంబు
యనెడు నుడి సర్వదా సత్య మగును గాక
కాలకాలప్రపన్నులై క్రాలు మమ్ము
నరయ నా కాల మేమి సేయంగఁ జాలు.? ౧౦౧

గీ॥ పండితౌఘంబులను దృష్టి పఱచుకొఱకు
ధరణిపసభానుమోదనార్థము రచించెఁ
గలివిడంబన మను శతకమును దీనిఁ
గవివరేణ్యుఁడు శ్రీనీలకంఠయజ్వ. ౧౦౨

గీ॥ దాని నాంధ్రీకరించె ని స్తంద్రభక్తి
భావనాపారవశ్యనిర్భరమనీష
హారితుఁడు మక్కపాట్యన్వయాబ్ధివిధుఁడు
రమ్యగుణనిధి వెంకటరత్నసుకవి. ౧౦౩

కం॥ శ్రీనీలకంఠమఖి వి
ద్యానిధికృపకలిమి సహరహం బిది బుధసం
తానామోదాప్రసరి
ద్యానీరం బగుచు జగతి వర్ధిలుగాతన్. ౧౦౪

ఇది శ్రీరామచంద్రకరుణాకటాక్షలబ్ధసరసకవితాధురీణ
హారితమునీంద్రగోత్రపవిత్ర మక్కపాట్యన్వయాబ్ధి
చంద్ర నాగమాంబా వేంకటాచలపుత్ర బుధ
విధేయ వేంకటరత్ననామధేయ ప్రణీతం
[ఆంధ్రీకృతం] బైన
కలివిడంబనము.

సమాప్తము.

ఓమ్ తత్సత్



మంగళాచరణము

మ॥ సకలాముష్మికసౌఖ్యసాధనము
శశ్వద్దుఃఖసంసారభం
జక మజ్ఞానతమోనిరాకరణభాస్వ
ద్భానుభానూదయం
బకలంకంబు రహించుగాత మిది తా
రార్యంబు వైరాగ్య మా
రక మోక్షామృతధారలం గురిసి
కార్పణ్యాగ్నిఁ జల్లార్చుచున్.

ప్రార్థన.

గీ॥ క్రమమును బూజ్య మగు నీలకంఠయజ్వ
నాగరికవాణి కభివాదనము లొనర్తుఁ
జిత్త మలరంగ వేగ వేంచేసి మత్కృ
లలితజిహ్వాసభాస్థలిం గొలువు దీర్పు.

కృతిసమర్పణము

గీ॥ నీలకంఠమహాకవి నిర్మితంబు
మామకానువదితము సంపాద్యమాన
సాధుముద మిది వైరాగ్యశతకవరము
శివపదాళిందకేళిరాజీవ మగుత.

వైరాగ్యము.

వైరాగ్యమ్

శ్లో॥ ఆస్తే కశ్చన భిక్షుః
సంగృహ్ణన్నవ్యయాని దశ
"న" "మ" మేత్యవ్యయయుగలం
యాచామస్త్వం కిమస్త్యన్యత్.

" ధీ సచివం ధైర్యం బలం
సంకల్ప విరోధి శాన్తి ధనమ్
విశ్వత్రయం విషయమిదం
వైరాగ్యంనామ సామ్రాజ్యమ్.

" రాజ్ఞో బిభ్యతి లోకాః
రాజానః పునరితోఽపివైరిభ్యః
ఆబ్రహ్మణః కృతాన్తా
దకుతోభయమస్పృహా రాజ్యమ్.

" భిక్షాప్రదా జనన్యః
పితరో గురవః కుమారకాః శిష్యాః
ఏకాన్తరమణహేతుః
శాన్తి దయితా విరక్తస్య.

జ్ఞానం వైరాగ్య మైశ్వర్యం తపస్సత్యం క్షమాధృతిః
స్రష్టృత్వ మాత్మసంబోధో హ్యధిష్ఠాతృత్వమేవ చ
అవ్యయాని దశైతాని నిత్యం తిష్ఠన్తి శఙ్కరే.

వైరాగ్యము

గీ॥ కలఁగను పదియవ్యయముల సంగ్రహణచతురుఁ
డగు నొకానొక భిక్షువా యనఘు మాకు
"న" "మమ" యనునవ్యయద్వితయము నొసంగ
